PR3SA107B153
1

మరో మహాభయంకరాలు

సిరిసిరి మువ్వలు,
ప్రాసక్రీడలు,
లిమబుక్కులు

DASARI SUBRAHMANYAM.
Editor-in-Charge, Chandamama
DONATED
TO
SUNDARAYYA VIGNANA KENDRAM.
HYDERABAD.

128

యం. శేషాచలం అండ్ కంపెనీ,

మచిలీపట్టణము : సికిందరాబాదు : మదరాసు-1.

MARO MOODU YAABHAILU

BY

SRI SRI

First Edition :
October, 1974


Published by :
M. SESHACHALAM & CO.
MACHILIPATNAM - SECUNDERABAD - MADRAS

Cover design :
GANGADHAR

Printed at :
KRANTI PRESS, MADRAS-1.

20735

Price : Rs. 2-00



ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
వారి 'ఇంటింటా స్వంత గ్రంథాలయం'
ప్రణాళిక చందాదారులకు ప్రత్యేకప్రచురణ-
ప్రాప్తిస్థానం:
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు

మరో మూడు యాభయిలు గురించి ఒకటి రెండు మాటిలు

విప్లవ సాహిత్యం విజృంభిస్తున్న ఈ రోజుల్లో, ఎప్పుడో రాసిన ఈ విమోషక సాహిత్యాన్ని పత్రికల్లోనే నిద్ర పోనియ్యకుండా పుస్తక రూపంలో తీసుకురావడం అనేది ఎంతవరకు ఔచిత్యంతో కూడిన చర్య అని జిజ్ఞాసువులైన పాఠకుల్లో చికిత్స జనించవచ్చును. అందుకు సమాధాన ముగా ఈ ఒకటి రెండు ముక్కలూ ఇక్కడ చెబుతున్నాను.

మొదటి సంగతి, ఎప్పుడో రాసిన రచనలతోబాటు ఈ సంపుటిలో కొన్ని కొత్తవికూడా (అవి చాలా కొద్దిపాటివే అయినా) ఉన్నాయి. సిరిసిరి మువ్వ, ప్రాసక్రీడలు, లిమబుక్కులు - వీటన్నిటిలోనూ, ఒక్కొక్క దానిలో - 50 కన్నా ఎక్కువగానే రచనలు ఉండటం గమనార్హమను కొంటాను. 48 పుటల నోటుబుక్కు అని పేరుచెప్పి అట్టల సంఖ్యకూడా కలిపి కిట్టింపు లెక్కలతో వ్యాపారులు ఒక విధంగా విద్యార్థులను మోసం చేసే ఈ కాలంలో 50 గేయాలని చెప్పి అంతకంటె ఎక్కువ సంఖ్యను ఇవ్వడం పాఠకులకు హర్షదాయకం కాగల దనుకుంటాను. ఇంగ్లీషులో Baker's dozen అంటే 13 అనే అర్థం ఉంది. అలాగే, నా చిన్న తనంలో - బహుశా ఇప్పుడు కూడా, పాతిక మామిడికాయలు అంటే 28 అని అర్థం పెట్టుబడిదారీ విధానపు చివరిదశలో జీవిస్తున్న మనం, కనీసం ఈ అవసానదశలో నయినా ఆ విధానపు మంచిగుణాన్ని (కొనుగోలుదారుకు

సంత్మ_ప్తీ, సంతోషమూ కలిగించడాన్ని) అందిపుచ్చుకోవడం బాగుంటుం దనుకొంటున్నాను. 50 కన్న ఎక్కువగా ఇవ్వాలన్న ఉద్దేశంతోనే కొన్ని కొత్త రచనలను చేర్చడమైనవి. త్వరలోనే వీటన్నిటినీ కలిపి ఒకే సంపు టంగా "మూడు శతకాలు" అనే పేరుతో ప్రకటించాలనీ, అందుకు ముందు చర్యగా ఈ "మరో మూడు యాభయిలు" గ్రంథస్థం చెయ్యడం జరిగిందనీ పాఠకులకు మనవి చేస్తున్నాను.

ఇది "విమోషక సాహిత్యం" అని మొదటే ఉగ్గడించాను. అయితే కేవలం నవ్వించడానికి మాత్రమే వీటిని రాయలేదు నేను. పత్రికా ప్రపం చంలో కార్టూనులు నిర్వహించే విధిని ఈ కవిత్వంద్వారా నేను సాధించ దలచుకున్నాను. అందుకే కొందరు దీన్ని "కార్టూను కవిత్వం" అని పేర్కొనడం జరిగింది. "బూతాడక దొరకు నవ్వు పుట్టదు" అని నవ్వించ డముతోనే తన పని తీరిపోయిం దనుకున్నాడు ఆనాడు కవిచౌడప్ప. కాని నా ఆదర్శం వేమన: అతని కవిత్వంలో కూడా హాస్యం ఉంది. దానితోబాటు పెథైర్, నీతి, ఉపదేశం ఇవన్నీ ఉన్నాయి. Rabelais, Rousseau, Voltaire మొదలగువారి నిశితహాస్య రచనలే ప్రపంచ విప్లవానికి ప్రేరక శక్తులుగా పనిచేశాయన్న నిజాన్ని మనం మరచిపోకూడదు. "కన్యాశుల్క" నాటకాన్ని ఒక ఫార్సుగా భ్రమపడేవారు ఈనాటికీ ఉన్నారు. కాని అందులో పైకి కనిపించే హాస్యరసం వెనుక తన సమకాలీన సమాజాన్ని దుయ్యబట్టిన బీభత్సరసాన్నే గురజాడ కవి ప్రదర్శించాడు. నా గురు ప్రముఖులలో గుర జాడ కూడా ఒకడని అందరికీ తెలుసు.

విప్లవాలు విజయవంత మవుతున్న నేటి యుగంలో, ఒకప్పుడు కవితా సామ్రాజ్యాన్ని పరిపాలించిన కరుణాశృంగారరసాలు అడుగున పడి పోవడమూ, అడుగున పడిపోయినవారి ఆశలకూ, ఆవేశాలకూ సంకేత ప్రాయంగా వీర, బీభత్సరసాలు విజృంభించడమూ ఇదీ నేటి సాహిత్య వాస్తవికత.

ఒక "sense of humour" అనే తల్లిపేరు జీవిత మృత్తిక నుంచి చైతన్య పోషకమైన పదార్థాలను అనుక్షణమూ ఈ కవిత్వానికి అందిస్తూ ఉంటూంది. ఈ విషయం తెలుసుకోకుండా ఊరికే నవ్వేసి ఊరుకునే వాళ్లు ఆఖరికి తామే నవ్వులపాలయి పోతారు.

"ఎవడు బతికేడు

మూడు యాభయిలు"

—ఒక సామెత

೧

పిరిపిరి ముప్ప్

80

కువిమర్శా మృణ్మయ ని
ర్జర మస్తిష్కాలు గ్రహింప జాలుదురా, మత్
ఛవిమత్ పవిత్ కవితా
క్షివిలోకన తీక్ష్ణధార? సిరి సిరి మువ్వా!

శుష్కచ్ఛాందస కవి జన
ముష్కరులకు సొంటి పిక్క, మూర్ఛమ్మున కా
యుష్కర్మము, తదుపరి శో
చిష్కృశున కప్పగింత సిరి సిరి మువ్వా!

నాలాగ కంద బంధ
జ్వాలా జాలాగ్ర సంవసత్ సద్గీతా
లాలాపించే కవితా
త్రీలోలుడు నహి నహీతి సిరి సిరి మువ్వా!

నీ త్యవినీతులలో గల
వ్యత్యాసం తెలిసినట్టి వా డెవ్వడు? నా
కత్యవసర మొకటే, పొ
చిత్యం వర్తనము నందు సిరి సిరి మువ్వా!

సంపాదకు డంటే నా
కింపారెడు భక్తి గలదు, ఎంచే తనగా
సంపూర్ణ మనుజుడాతడు
చింపాంజీ కన్న నయము సిరి సిరి మువ్వా!

బేషరతు బ్రతుకు కోసం
శోషిల్లెడు మూమకాత్మ చుట్టూ ఏవో
ఘోషలతో నియమా లా
ద్వేషిస్తే ఏది దారి? సిరి సిరి మువ్వా!

నాకూ ఈ లోకానికి
తూకం సరికువర లేదు తొలినుంచీ, అ
చ్చే! కప్పల తక్కెడ పలె
చీకట్లో చిందులాట సిరి సిరి మువ్వా!

ముందుకు పోతానంటే
ఎందుకు నీ విరగబాటు ఇటనే నిలుచో
మందుకు వెనక్కి పోవల
సింపని శాసిత్రు కూడ సిరి సిరి మువ్వా!

గడియారం వెనుకకు త్రి
ప్పెడు వారే నేడు మనకు పెత్తనదారుల్
నడికడలిని పడవను ముం
చెడు నావికు లిట్టివారె సిరి సిరి మువ్వా!

స్వాతంత్ర్యం, సామ్యం, సు
భ్రాతృత్వము లనుచు చిలుక పలుకుల తోడన్
నూతన నిగళ నిబంధన
చేతస్కులు వెలసినారు సిరి సిరి మువ్వా!

ఇంతెందుకు వింతల్లో
వింతైన విశేష మొకటి వినిపిస్తున్నా!
సొంతంగా, సొంతంగా
చింతిస్తే పెద్దతప్పు సిరి సిరి మువ్వా!

తలకాయలు తమ తమ జే
బుల లోపల దాచుకొనుచు పోలింగుకు పో
వలసిన రోజులు వస్తే
సెల వింక డెమోక్రసీకి సిరి సిరి మువ్వా!

11

గొర్రెల మందగ, వేలం
వెర్రిగ ఉద్రిక్త భావ వివశులయి జనుల్
కిర్రెక్కి పోయినప్పుడు
చిర్రెత్తుకు వచ్చు నాకు సిరి సిరి మువ్వా!

ఈ రోజులలో ఎవడికి
నోరుంటే వాడె రాజు, నూరుచు మిరియాల్
కారాలు, తెగ బుకాయి
స్తే రాజ్యా లేలవచ్చు సిరి సిరి మువ్వా!

యుద్ధం పోతేనేం? వా
గ్యుద్ధాలూ కాగితాల యుద్ధాలూ లో
కోద్ధరణ పేర మళ్ళీ
సిద్ధమురా కుందవరపు సిరి సిరి మువ్వా!

వ్యవహారాంధ్రం జీవ
ద్భవాహ మది వదలిపెట్టి పాతవయిన, స్థా
ణువయిన గ్రాంథిక భాషను
చెవి నెవ్వడు పెట్టి నేడు? సిరి సిరి మువ్వా!

జగమంతో జగడం కో
రగా దగదు కాని, దాని తస్సాగొయ్యా[1]
నగలాగ వెలుగును గదా
చిగిర్చితే నాలుగింట సిరి సిరి మువ్వా!

కందం తిక్కన గారిది;
కుంచవరపువారి ముద్దు కుర్రని దంతే!
అందరి తరమా కందపు
చిందుల కిటుకుల్ గ్రహింప, సిరి సిరి మువ్వా!

---

1. కంటి కింపైన యతి

12

భాష కొకస్థాయి నిచ్చే
ప్రాసలు యతు లలంకృతులు వ్యాకృతు లయ్యా
పైపై సొగసు పూతకైతే
చేసే దేమున్న దింక? సిరి సిరి మువ్వా!

వ్యాకరణం తో కుచ్చుకు
కాకవు లూరేగుతారు కానీ సుకవుల్
వ్యాకృతి ఆకృతి మార్చే
సే కావ్యా లల్లగలరు సిరి సిరి మువ్వా!

తేనెకు సీసా, బంగరు
పళ్ళేమునకు గోడ చేర్పు కావాలి సరే!
మధు కనక ప్రాముఖ్యం
సీసా గోడలకు లేదు సిరి సిరి మువ్వా![2]

వాగ్వాదము ఖేద మగున్,
భాగ్వత మనరాదు భాగవత మనవలయున్,
దిగ్వాసుడు శంకరుడె!
ఋగ్వేదము బొమ్మరిల్లు ఋషితతికి సిరీ!

Goldవ్యామోహం చెడ్డది,
Mildవ్యాయామం శరీర మాద్యం ఖలుడా!
Childవ్యాపారం కూడదు,
Oldవ్యూహను హొయ్డు చేయకోయి సిరి సిరీ!

సింహాలకు zoo లుండును,
సంహారమె సృష్టియగును సామాన్యముగా,
అంహస్సు లయిను పుణ్యము,
Somehow మన కవన మిట్లై ప్రవియించు సిరీ!

---

2. స్వచ్ఛంద కందం

13

మీసాలకు రంగేదో
వేసేస్తే యవ్వనం లభించదు నిజమే!
సీసా లేబిల్ మార్చే
స్తే సారా బ్రాంది యగునె? సిరి సిరి మువ్వా!

"ర"మ్మని ఆహ్వానిస్తే
పొమ్మనడం పాడికాదు పూవిల్తుని రా
బ్యమ్మనకున్, మధుశాలకు—
చెమ్మ సుమీ రెండు చోట్ల సిరి సిరి మువ్వా!

అంతా సురాఘుటేశులె,
అంతింతో అచమాన మడిగే వారే!
పంతానికి మాత్రం శివ
చింతా దీక్షితుల మంత్రు సిరి సిరి మువ్వా!

ఉగ్గేల త్రాగుబోతుకు?
ముగ్గేలా తాజమహలు మునివాకిటిలో?
విగ్గేల కృష్ణశాస్త్రికి?
సిగ్గేలా భావకవికి? సిరి సిరి మువ్వా!

మాస్కోకు వెళ్ళగలిగే
ఆస్కారం లేకపోయి నప్పటికైనన్,
విస్కీ సేవిస్తూనే
స్త్రీస్కీనై బతక గలను సిరి సిరి మువ్వా!

నేనూ ఒక మూర్ఖుణ్నే
ఐనా నాకన్న మూర్ఖు లగపడుతుంటే
ఆనంద పారవశ్యము
చె నవ్వక తప్పలేదు సిరి సిరి మువ్వా!

14

పెద్ద చెరువు దోమలలో
పెద్దదయిన దిబ్బశర్మ పేరింటిది తా
మొద్దబ్బాయి చరిత్ర ర
చిద్దామని సిద్ధపడదె సిరి సిరి మువ్వా!

హాస్య రచనలో నొక్క ర
హాస్యం కలదనగ వచ్చు నది యేవన్నన్
వేశ్యా మాతల సన్నిధి
శిష్యరికం ఆరు నెలలు సిరి సిరి మువ్వా!

పెదబాల శిక్ష చదివీ
చదవడమే తడవుగాగ సాహిత్య విశా
రదు లయినట్లుగ భావిం
చెదరు గదా కొంతమంది సిరి సిరి మువ్వా!

మేం గొప్పవాళ్ళ మంటూ
సంగీతం తీయునట్టి చవటల నెల్లన్
బంగీ కట్టి పయోరా
శిం గూలగ ద్రోయవలదె సిరి సిరి మువ్వా!

ఎన్నికలకు నిలుచుంటే
త న్నెదిరించిన సమస్త తదితరుల పయిన్
మన్నెత్తి పోయు వీరుని
చెన్నెవ్వడు పొగడ గలడు? సిరి సిరి మువ్వా!

ఏ యెండకు సరిపోయే
ఆయా గొడుగుల ధరించు నాతని బ్రతుకే
హేయ మటువంటి మానిసి
చేయడు తుది చిల్లిగవ్వ సిరి సిరి మువ్వా!

తా దెచ్చిన కుందేటికి
పావమ్మలు మూడె యనుచు పైగా తన దు
ర్వాదానికి స్తాంపుగల ర
సీ దిస్తా నను నొకండు సిరి సిరి మువ్వా!

పనిలేని యట్టి మంగలి
మునుకొని మార్జాల శీర్షమును గొరిగెడు తీ
రున రాస్తా నేపొ, రా
సిన దానికి కోప మేల? సిరి సిరి మువ్వా!

"దెయ్యాలను చూపిస్తా
నయ్యా ర" మ్మనుచు నొక్క ఆసామీ నా
కయ్యా, తన కూతుళ్ళను
చెయ్యాపుచు పిలిచి చూపె సిరి సిరి మువ్వా!

విసుమానముగ ఖర క్షీ
ర సాగర గరంగరం తరంగాంతర దీ
ర్ఘ సుషుప్తిలోంచి మేల్కాం
చి సలాం కావించె నొకడు సిరి సిరి మువ్వా!

బంగాళాఖాతంలో
సంగీతం పారవైచి సాయంకాలం
కాంగానే ఆకాశపు
చెంగావిని త్రాగె నొకడు సిరి సిరి మువ్వా!

కప్పలను తెచ్చి ఒక రా
చ్చిప్పం బడవైచి కండ చీమలతో కా
రప్పించి జిల్లి తింటే
చిప్పిల్లునె కవన ధార? సిరి సిరి మువ్వా!

16

బీడీలు కాల్చుకుంటూ
గాడిదలను తోలుకుంటు, కసరత్ చేస్తూ
పాడుకొను నెవడు వాడే
జీడికి రా జగును నేడు సిరి సిరి మువ్వా!

ఇటువంటి పద్యములు నే
ఘటికా శతముల్ రచించగల నైతేనేం?
కుటిల మతులైన కొందరు
చిటిలింతురు కనుల బొమల సిరి సిరి మువ్వా!

అదిరా అసలు రహస్యం
చదవేస్తే ఉన్న తెలివి జారిన రీతిన్
పదవీ స్వీకారంతో
మది చెదిరెను భారతీయ మంత్రులకు సిరీ!

వెళ్ళిరి దొర లనుకుంటే
కోళ్ళు తినే వాళ్ళ బదులు గొర్రెల్ని తినే
వాళ్ళొచ్చినట్లు కాంగ్రెస్
కుళ్ళాయిల వాళ్ళవల్ల ఘోరాలు సిరీ!

దోచేసే వాళ్ళను ఏ
దో చేస్తుందని శివాశతో చూస్తుంటే
దోచేస్తోంది కదా, కం
చే చేనును మేసినట్లు లీ ప్రభుత సిరీ!

దేశంకోసం త్యాగం
చేశా మని చెప్పి పదవి చేపడగానే
చూశారా! మన కాంగ్రెస్
చేసిన పని సిగ్గుచేటు సిరి సిరి మువ్వా!

నిజమైన శత్రువులతో
భుజం కలిపి ప్రజల బాధ పొడిగించే, స్వీ
యజనుల హింసించే ఫా
సిజమున్ ధోరణి వహించె సిరి సిరి మువ్వా!

దేన్నైతే పూర్వం కా
దన్నామో, రాక్షసత్వ మని యెంచామో,
దాన్నే ఆరాధిస్తే
చిన్నతనం వేరె కలదె? సిరి సిరి మువ్వా!

మన కాంగ్రెసని యసెంబ్లీ
కనుపగ నది వున్న స్వేచ్ఛ నవరోధించెన్
మనసు నపుంసక మని పం
చిన దయితన్ దవిలినట్లు సిరి సిరి మువ్వా!

దేవుడి పేరిట ఏవే
వో వెధవపనుల్ పొనర్చు టున్నడె కద, హిం
సావాదం గాంధీజీ
సేవకులే చేయలేదె! సిరి సిరి మువ్వా!

చీకటి బజారులో (వే
ళా కోళం కాదు) లక్షల కొలందిగ మ
స్కా కొట్టిన వాళ్ళంతా
శ్రీ కాంగ్రెస్ వాదు లౌర! సిరి సిరి మువ్వా!

గౌను బనాయిస్తే దొర
సానిగ గడసాని మార జాలునె? ఖాదీ
తానులు సైతాను ధరి
స్తే నాయకు డెట్టు లవును? సిరి సిరి మువ్వా!

ఎన్నా ళ్ళీ దారిద్ర్యం?
ఎన్నా ళ్ళీ అస్వతంత్ర హీన స్థితి? ఇం
కెన్నా ళ్ళీ వైఫల్యం?
చెన్న నగర రాజ్యమందు సిరి సిరి మువ్వా!

కోయకుమీ సొరకాయలు
వ్రాయకుమీ నవల లని అవాకు చెవాకుల్
డాయకుమీ అరవ ఫిలిం
చేయకుమీ చేబదుళ్ళు సిరి సిరి మువ్వా!

ఊళ్ళో తిరిగే కుక్కలు
మళ్ళీ కనబడని యెడల మన కేం పోయెన్?
జిల్లా కలెక్టరున క
ర్జీ ల్లిఖియించిన పనేమి? సిరి సిరి మువ్వా!

జెండా ధరించి కేకల
ఖండంగా వేసి పేసి ఖైదుకు పోతే
పండువలె, జాజిపూవుల
చెండువలెన్ పడునె స్వేచ్ఛ? సిరి సిరి మువ్వా!

బారెట్లా అయితే సాం
బా రెట్లా చెయ్యగలడు? భార్య యెదుట తా
నో రెట్లా మెదలించును?
చీ రెట్లా బేరమాడు? సిరి సిరి మువ్వా!

రామాయణాలనే మ
ళ్ళీ మళ్ళీ దెచ్చి ముచ్చిలించే కన్నా
ఆ మోస్తరు రచనల్లో
క్షేమంగద రామకోటి సిరి సిరి మువ్వా!

ఈ కావ్యం దట్టమగు పొ
గాకు పొగల నట్టినడుమ కాంచెను జన్మన్
లోకంలో సహృదయులే
చేకుందురు గాక దీని సిరి సిరి మువ్వా!

ఈ శతకం యెవరైనా
చూసి, చదివి, వ్రాసి, పాడి సొగసిన సిగరెట్
వాసనలకు కొచ వుండదు
శ్రీశు కరుణ బలిమి వలన సిరి సిరి మువ్వా!

20

ముఖపుట యొక్క భిన్నమైన

1

ప్రాపకీడలు

30735

వాదానికి వాద ముంది
బాణానికి బాణం
స్నేహానికి రాగ ముంది
గానానికి ప్రాణం

వాదా న్నెదిరించలేని
వాడే తిడతాడు
వాదబలం మూలధనం
అదే వాడి కుతితాడు

నేల మునగ చెట్టెక్కగ
నిచ్చెన వేస్తా డటుగా
పెర్మనెంటు వామనుడికి
త్రివిక్రమత వే రొకటా?

ధన స్వామ్య సంస్కృతికే
దన్నుగ నిలిచాడు
దరిద్ర దేశంకోసం
తన్నుక చచ్చాడు

దేశభక్తి వాడికి ము
త్తాతగాడి సొత్తు
నిజమాడే వాడేమో
పరదేశపు తొత్తు

బడబడ బెకబెక లాడే
నూతిలోని కప్పకు
చైనా దార్శనికత ఇక
బోధపడే దెప్పుడు?

సినిమా ఎంగిలి మెతుకులు
సిద్ధాన్నం చేసుకొని
దిగంబరుల ఊ సెత్తడు
తెలివిగ నో ర్మూసుకొని

ప్రొడ్యూసరు కాలి బూటు
షడ్రస మిష్టాన్నం
తా రారాధన మొకటే
తప్పనిసరి భ్రష్టాధ్వం

ఐడియాల దారిద్ర్యం
అయ్యయ్యో అనర్థం
అమ్మిందే నాల్లు చోట్ల
అమ్మాలని ప్రయత్నం

విదూషకుడి విప్లవాన్ని
సవాల్ చేయు రెడ్డి
రబిలే వోల్టేర్ రాతల
చదవలేని జడ్డి

డిక్కెన్సును చదివాడా?
చాప్లిన్‌నే మరిచాడా?
అందాకా ఎందుకు మన
గురజాడను విడిచాడా?

తిరుపతి వెంకట సుకవుల
తిట్టు కవిత ఫలితంగా
మూగనోళ్ళు మారలేదొ
కవితా సంకలితంగా?

లోని కుళ్లు పైకొస్తే
అది మంచిది వొంటికి
మానసాల కల్మషాల
కెథార్సిస్సు వంటిది
సమకాలిక జీవితమే
సత్కవితా వస్తువు
అన్నమీ, కుకవీ చచ్చిన
వంకే పడి చస్తురు

నవరసాల నాయకుణ్ణి
కవనం నా ఆయుధం
ఈ శతాబ్ది నేలుతుంది
బీభత్స రసాయనం
నా రాతలు శ్రోతల్లో
పుట్టించాయంట రోత
అయితే నా ఉద్దేశం
నెరవేరిం దన్నమాట

బీభత్సం రసరాట్టు
దాని స్థాయి జుగుప్స
అజీర్ణాని కౌషధ మది
అనవసరం వికిత్స

అసహ్యాన్ని పుట్టించడ
మన్నదె నా హితభావన
ఎవరిమీద ఎందుకోస
మన్నది మీ అవగాహన

కరుణరసం, శృంగారం
వాడిన పూరేకులు
వీరరసం, బీభత్సం
ఈ నాటి తుపాకులు

ఆనాడూ ఈనాడూ
హాస్యానికి విలువ కద్దు
సాహిత్య సభాంగణాన
వ్యంగ్యానిది మొదటిపద్దు

శాంత్యహింసలను జపించి
చవటలుగా మారినాం
పోరాటం చేతకాని
బోకుల మైపోయినాం

ఆలోచన మీద నిషా
వేస్తున్న లఫంగులు
పోలీసుల కొత్తపేట
పుస్తకాల దొంగలు

విస్సిగాళ్ళి నమ్ముకున్న
వెర్రి వెంగళప్పలు
సాహిత్యం మీద చెయ్యి
వేస్తున్నా రిప్పుడు

క్రైమ్, సెక్సు పుస్తకాలు
కమ్మనైన భోజనం
జాతిని మేల్కొలుపు రుంచు
విప్లవ నీరాజనం

పరుపు కింద బూతు బుక్కు
గది గోడలు గలీజు
నడి తరగతి నాగరికత
స్వవంచనల రివాజు

పరమానందయ్యగారి
శిష్యుల్లో ఒకడు
బ్రహ్మానందయ్యగారి
భటులమధ్య శగటు

కనిపించని మాధవుణ్ణి
కాన్కలతో కొలుస్తాడు
కనిపించే మానవుణ్ణి
కాలరాయ బలుస్తాడు

ఈ పదవులు, ఈ బ్రదుకులు
శాశ్వతమని భ్రమించినా
ఎరుపెక్కిన తూర్పుదిక్కు
అపరాధుల క్షమించునా

కమ్మని కలలే కంటూ
చల్లగ నిద్రిస్తున్నా
నిద్రాభంగం చేసే
దోమల మర్దిస్తున్నా

నిదురలేచి స్వప్నాలను
మలుస్తాను కావ్యంగా
మనుషులార రారండని
పిలుస్తాను శ్రావ్యంగా

ఫిట్టు జల్లి మశకాలను
ప్రజలే చంపేస్తారు
నా కలలే వాస్తవమై
నాకం చవి చూస్తారు

అంతస్సుల రహస్యాలు
తెలుసు నాకు బాగా
ఛందస్సులు తోకముడిచి
చేయు నాకు జాగా

అంతస్తుల చదునుచేసి
అధికారుల పనిపడతా
సంత్రస్తుల కభయమిచ్చి
సంకెళ్ళను విడగొడతా

పాతబడ్డ పురాణాలు
పఠనీయ గ్రంథాలు
అందుకనే విద్యార్థులు
అశాస్త్రీయ దివాంధాలు

భ్రష్టాజుగ చట్రాతిగ
పేరు గొన్నవాడు
పారితోషికాలు లాగి
బలే బలుస్తాడు

ఆర్డినెన్సు పరిపాలన
ఆర్డినరీ రుటీను
దివాలా దివాణానికి
గవర్నరే అమీను

కాంగ్రెసు కింకా యెందుకు
కాయకల్ప చికిత్స?
దాని పేరు చెబితేనే
మేరలేని జుగుప్స

పిట్టపోరు పిట్టపోరు
పిల్లి తీర్చినట్టుగా
రెడ్డి తగవు కమ్మతగవు
రెడ్డు తీర్చ్తి గుట్టుగా

మేలుకొన్న ప్రజల కెవరు
మేలు జేయ వలంతులు
వారలకే అధికారం
వారలే జయింతురు

లాటీలకు లోటుండదు
జైళ్లలో చోటుండదు
రాబోయే ఎన్నికలో
రౌడీలకు వేటుండదు

పోలీసుల రాజ్య మిది
పోలిం గొక బూటకం
ఫాసిజమై మారుతోంది
ప్రజాస్వామ్య నాటకం

కరువు కాటకాల మధ్య
పెరిగె ప్రజల ఆర్తి
గాలి వానతోనే ఇక
కథకు పరిసమాప్తి

క్రయ విక్రయ సమాజ మిది
లాభలబ్ధి లక్ష్యం
విజృంభించు విప్లవాలె
ప్రజను చేర్చు గమ్యం

క్రమబద్ధం కానట్లే
కనిపించే చరిత్ర
పరిణమించి ధరిస్తుంది
జన విప్లవ పాత్ర

ఉద్యమాలు పొందవచ్చు
తాత్కాలిక పరాజయం
ఆఖరి సంగ్రామంలో
అరుణారుణ మహోదయం

పాతకి వేస్తారు జనం
పది నిలువుల పాతర
భావికి చేస్తారు జనం
భవ్యమైన జాతర

విప్లవ ప్రతీఘాతక
విభ్రమాల చేత
గుడ్డికన్ను చదవలేదు
గోడమీది వ్రాత

విలసిల్లాత వెలుగు జల్లి
తెలుగు తల్లి ప్రాంగణం
సమగ్రాంధ్ర వసుంధరకు
జయ జయ జయ మంగళం!

ఈ దినాలు సుదినాలా,
చేదు చేదు దినాలా?
మాధుర్యం, సౌందర్యం
లేదు లేవ ననాలా?

మైసా వలలో చిక్కిన
మన దేశపు స్మగ్లర్ను
మాఫియాకు దారి చూపు
మహా డేంజరు సిగ్నల్ను!

దొంగనోట్ల సంపదలో
దోపిడి సరారు
పోటీ సర్కారు పెట్టి
లూటీ చేస్తాడు!

ప్రజల గోడు మరచిపోవు
ప్రభుల నెవరు మెచ్చ రిక!
పదవి వదలలేని వాళ్ళ
కిది కడపరి హెచ్చరిక!

32

3

తీపు బుుక్కలు

నేను —

ముసలివాణ్ని
కాను, అసలు వాణ్ని!
పడగెత్తిన తాచుపాము బుసలవాణ్ని!
పీడితుల్ని వెంటేసుకు మసలు వాణ్ని!
అందుకున్న ఆకాశపు కొసలవాణ్ని!

కాను

నిజంగా నేను
ప్రజల కవినేను
ఎంచేతంటేను
వాళ్ళని చదివేను
చదివించే రాసేను.

రంగు (1)

ఎరుపు
ద్రోహుల గుండెల్లో కురుపు
ఆరాటానికి ఆటవిడుపు
పోరాటానికి పిలుపు
దానిదే గెలుపు

రంగు (2)

నల్ల దొరలు
దుష్పరిపాలన ధురంధరులు
పెంచుతున్నారు ధరలు
నించుతున్నారు చెరలు
దించుతున్నారు చీకటి తెరలు

రంగు (3)

తెల్ల కమ్యూనిస్టులు
రక్తపాతాని కనిష్టులు
విప్లవానికి బహిష్టులు
ఇంది రారాధనలో శ్రేష్ఠులు
నవభారత ధార్తరాష్ట్ర లీ రివిజనిస్టులు

రంగు (4)

ఆకుపచ్చ విప్లవం
ఆహార సమృద్ధికి విత్తనం
అయినా అలగాజనానికి విక్లబం
అది చేసే అన్యాయాల విక్రయం
ఆపం డని నా విన్నపం!

హళ్ళీసకం

వారే గుళ్లీ
బిగించి కారాకిళ్ళీ
ఇలా వచ్చావేం కాళ్ళీ
డ్చుకుంటూ మళ్ళీ?
ఇక్క డేముంది, సున్నకి సున్నా-హళ్ళీకి హళ్ళీ!

పరిమిత వాదులు

నిన్నటి కమ్యూనిస్టులు
నేటి మర్యాదస్తులు
ఉదారవాదులు, సంపన్న గృహస్టులు
వ్యాపారైక దృష్టులు
తపోభ్రష్టులు!

ష్మోళ

సమ్మెల వేళ
కవి సమ్మేళ
నా లేల? ఓరోరి కవుళ
విసరా దిగంతరాళ
కరాళ దిగంబరగ్రీవ మేళ!

సినీసిజం

ఫిలిం ప్రపంచం ఫిల్తీ
అందులో దంతా కల్తీ
ఎలాగైనా లాభాల్తీ
సేందుకే సిద్ధం అందులో ప్రతీ శాల్తీ
దాన్ని జాతీయం చేయక పోవడం గల్తీ

ఆక్సిజనులు

దిగంబర కవులు
ముళ్ళగులాబీ పువ్వులు
ఆగ్రహ భార్గవులు
ప్రభువుల శిరసులపై పరశువ్వలు
పగపట్టిన చక్షుశ్శ్వవులు!

ఏం లాభం?

పెరిగితే వ్యాపార దృష్టి
మరిగితే లాభాల వృష్టి
దొరికితే అమెరికా ముష్టి
మిగిలేది విగ్రహపుష్టి,
నైవేద్య నష్టి

స్వాహాకార్లు

పిల్లికి బిచ్చం పెట్టని సాహుకారు
కుదరని మతపిచ్చి పట్టిన స్వాములారు
పెద్ద పెద్ద మాటల వెనుక దాగుతారు
డబ్బుతో రౌడీలను సాకుతారు
ఆంచేత కామ్రేడ్స్! హారాహుషారు

ఆరోగ్య స్నానం

విచిత్రమైన వియత్నమైజేషన్
అసహ్యమైన సిఫిలిజేషన్
అసభ్యమైన సెగ్రిగామినేషన్
అనుచితమైన కంటామినేషన్
అవసరం డీ-అమెరికనైజేషన్

హౌస్

స్పేస్
సుభాస్
చంద్రబోస్
లా, సెబాస్టి
అంతా కామోష్

సమాజ శస్త్రవైద్యులు

విచిత్ర వీరులు నక్సలైట్లు
అన్యాయాలకి ప్లైనమైట్లు
అంధకారంలో టార్చిలైట్లు
నవయువ జీవన కాస్మోనాట్లు
వాళ్ళంటే హడిలిపోతారు నిక్సనైట్లు

పత్రికా స్వాతంత్ర్యం

ఎడిట రయ్యవార్లంగారు
నీరస గంగాధరం గారు
పచ్చి వెలక్కాయ మింగారు
దిగంబరు లంటే కంగారు
ఇత్తడే వారికి బంగారు

మందులకు మందులు

కందకు
లేని దురద బచ్చలి కెందుకు?
అయినా వాదించేందుకు
నా ముందుకు
వస్తే ఇస్తా కాస్త మందుకు

అది వాళ్ళ తద్దినం

అప్పుల వాళ్ళ బాధ ఉందే
తస్సాదియ్యా (సందే
హం లేదు) చాలా ఇబ్బందే!
అయినా చెబుతున్నా ముందే,
బాధ వాళ్ళైతే సుఖం మన్దే!

1963 లో

పిడుక్కీ బియ్యానికీ ఒకే
మంత్రం పఠించడానికే
తయారయింది చీనా — అందుకే
నిజం చెప్పిందికే
వెళ్ళింది సిరిమావో బండార నాయకే

1970: లంకా జనా స్నుషినోభవన్తు

సింహళ దేశపు పోటర్లు
సిరిమావో వెనరేటర్లు
విప్లవానికి ధర్మామీటర్లు
విద్యుచ్ఛక్తి జెనరేటర్లు
వాళ్ళే అమెరికాకి వాటర్లూ!

వివాదాంధ్ర

దిక్కులేని దివాళాంధ్ర
పెంటమీద పిశాచాంధ్ర
కృత్తపుచ్ఛ సృగాలాంధ్ర
మత్తతుచ్ఛ మసాలాంధ్ర
వెర్రెత్తిన విషాదాంధ్ర

సినీమాయ

నీతి నీమా
ల్లేని సినీమా
ముందు ప్రణామా
లెందుకురా? అది మనీ మా
ర్కెట్ ఎనీమా

క్రిమినల్లులు

క్రిమినల్ సెక్స్ క్రిములు
పురజనుల ఎముకలు నములు
అవి నించిన పత్రికలే యములు
వాటిని ప్రచురించే నరాధములు
ఆ క్రిములతోనే సములు

దూ దూ మా దూ మా

ఎల్లి వేళల నిజం చెప్పరా...దూ
తల్లిదండ్రుల మాట వినరా...దూ
ఎదుటివాడి మేలు కోరరా...దూ
ఎంచి ఎంచి మంచి పెంచరా...దూ
మంచివారి పంచ చేరరా...దూ

సలహా

అబ్బబ్బా - బలే జోరుగా
అన్నన్నా - బలాదూరుగా
అమ్మమ్మా - ఇదే తీరుగా
అర్రర్రే - మరీ మొరాయిగా
అయ్యయ్యో - తిరగకురా సవాసేరుగా!

KG దాటని—

మాజీ కమ్యూనిస్టులు
ఈజీ బతుకుల కిష్టులు
రాజీ భావాకృష్టులు
నాజీ భూతావిష్టులు
ట్రాజీ-కామికల్ నియో-కేపిటలిస్టులు

అ. భా—

జనసంఘం
మారణ సంఘం
ప్రతారణ సంఘం
విదారణ సంఘం
కలహ కారణ సంఘం

నిర్—

జన సంఘం
హరే రాం భజన సంఘం
అశక్త దుర్జన సంఘం
అపకీర్తి సమార్జన సంఘం
అమేధ్య భోజన సంఘం

చిట్కా—

సమస్య
లు అమావాస్య
లైతే అవశ్య
కరణీయాలు హాస్య
కిరణాల ప్రసారణాలురా శిష్య!

నక్కా—శ

ఇది జనస్వామ్యం
కాదు, ధనస్వామ్యం
యాంకీ ఋణస్వామ్యం
రూసీ వ్రణస్వామ్యం
నిశ్శేషస నిర్వీర్య వృషణ స్వామ్యం

స్వార్థపరులకు హెచ్చరిక

ఈ నాడు నేషనల్
అంటే ఇర్రేషనల్
పైగా సెన్సేషనల్
ఏతత్సంబంధ ఘోషణల్
నిరర్థక దుర్భాషణల్

ఎండా వానా కుక్కల నక్కల పెళ్ళి

సర్వత్రా శవసేనల శివాలా?
స్వయంసేవ సంఘీయుల సవాలా?
ఫేరవాల భైరవాల రవాలా?
ఇక రాజ్యం రణరంగం అవాలా?
అయితే వాళ్ళ గతే తువకు దివాలా!

కళాకాళీ

సోమ
సుందర దోమ
రామ రామ
సుకవితామ
తల్లికి ప్రవాస సీమ!

మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

ఆరుద్ర చేస్తున్న విమర్శనాలు
అసాహిత్యానికి నివర్శనాలు
అబద్ధాల ప్రదర్శనాలు
అతగాడి ఇటీవలి ప్రలోచనాలు
అజీర్తి సుఖ విరేచనాలు

అహహా!

ఇహ
లోకం ఒక ప్రహ
సనం బక రాక్షసుడి గుహ
అక్కడ తప్పకు స్పృహ
అహ్హహ్హహ్హహ్హా హ!

ఇహీహీ

ఇందిర పందిరి నీడ
ఓ హెూయి గజ్జెల కుర్రోడ
జయేందిరను వెదుకాడ
బోతున్న నిన్ను జూడ
నవ్వోస్తుంది నాకుగూడ

తెలుసా

విరసాని కెదురొడ్డి
అబ్బాయ్ డియర్ మల్లా రెడ్డి
నువ్వు రాస్తున్న గుడ్డి
విద్వేషపు రాతల జడ్డి
తనం వల్ల విరుగుతుంది అరసం నడ్డి

భూత వైద్యులు

సిండికేటు గాళ్లు
పుండులాంటి వాళ్ళు
రియాక్షన్‌కి గీటు రాళ్లు
ఇక్ష్వాకుల నాటి కుళ్లు!
వాళ్ళంతా జోడెద్దుల నాటు బళ్లు

ఏం చేసాం

దాశరథి
నవ్య కళానిధి
కావ్యపయోదధి
ఐనా చైనా అంటే అధి
కాధిక భయం అతని దుర్విధి

కిరాణా కొట్టు

సినారె

బళారె

అన్నిట్లో హుషారె

సినిమా రె

డీమేడ్ సరుక్కి తయారె

చూస్తారుగా

మీ ఇష్టం

ఏదైనా అనండి, బాలారిష్టం

లేదా సారస్వతారిష్టం

మడేదైనా! కాని మా సిస్టం

రేపటి విప్లవానికి నాంది అనేదే స్పష్టం!

మానిఫెస్టో

విప్లవ సాహిత్యం

పోయే దారి కంటక భూయిష్టం

దాని ప్రధాన రసం బీభత్సం

దాని పునాది సాంఘిక యాథార్థ్యం

దాని ఆదర్శం వర్గ రాహిత్యం

గ్, మ్, ఘ్

కువిమర్శకుల ఊహల్లో చిల్లులు

అచ్చుతప్పని హల్లులు

రుద్రాక్ష పిల్లులు

వాళ్ళ తల్లులు

నెత్తురు పీల్చే నల్లులు

వార్నింగ్

నోటి దురుసు నోరి
నీరసపు కొడారి
పేరులేని మూరి
అటుపోతే కాలు జారి
చెడిపోతావ్ నీక్కు కారి

నారాయణ నారాయణ

వెయ్యి పడగలు
లక్ష పిడకలు
లక్ష పితలు
కాగితపు పడవలు
చావస్తపు గొడవలు

శుభం భూయాత్

అమెరికా జులుం బెడిసింది
రష్యా హయాం ముగిసింది
ఇంగ్లాండ్ తోక ముడిచింది
ఐరాస కోరస్‌గా అరిచింది
జనచైనా గెలిచింది

విరసం-1

విరసం ప్రణాళిక
విప్లవ సాహిత్య ప్రకాశిక
నవయువ రక్త ప్రవేశిక
భవితవ్య భవ్య ప్రతీకిక
అరసానికి కొరకరాని ప్రహేళిక

విరసం-2

విరసం విరోధుల నోళ్లు
వాంతి చేసుకుంటున్నాయ్ నుళ్లు
కదులుతున్నాయ్ వాళ్ల కీళ్లు
నెమకుతున్నాయ్ నెరసులకై వాళ్ళ కళ్లు
పరుగిడుతున్నాయ్ వాళ్ళ గుండెల్లో రైళ్లు

విరసం-3

విరసం అరణ్య కంఠీరవాలు
వేస్తున్నాయ్ బ్రహ్మీమీద సవాలు
వీస్తున్నాయ్ రుధిరపు నిలాలు
పదునుపెట్టి కత్తుల కలాలు
తెరుస్తున్నాయ్ వెలుతురు కవాటాలు శతాధికాలు

అగ్నిపరీక్ష

చెయ్యాలి పరిస్థితుల సమీక్ష
వహించాలి దీక్ష
వర్గ శత్రువులపై కక్ష
పరిష్కరించి సమస్యలు సవాలక్ష
విధించాలి వెధవలకు తగ్గ శిక్ష

చితపుటి

విప్లవకారుల విధ్వంస
బీభత్సకాండకు నా ప్రశంస
అవెన్నడూ కానేరదు హింస
అది నూతన చేతనా రిరంస
మానవ మానస మానసతోవర హంస

సుజలాం, సుఫలాం

సామ్యవాదం
ఈనాటి వేదం
అందరిలో మారుమ్రోగే నినాదం
అందరికీ అందిస్తుంది మోదం
అది సఫలం, సుఫలం, శ్రీదం!

పిలుపు

కదన విహారానికి కత్తి పట్టు
కార్మిక వీరుడవై సుత్తి తిప్పు
ప్రగతి విరోధుల భిత్తి కొట్టు
సామ్యవాదాన్ని నీ గుండెల్లో హత్తి పెట్టు
సమానతా సదాశయాన్ని నెత్తి కెత్తు

మలుపు

సమైక్య సందేశం చాటి
ఈ నాటి
ఖండాంతర సహస్రకోటి
కష్టజీవుల విజయధాటి
విజృంభిస్తోంది సరిహద్దుల దాటి!

Sundaraya Vignana Kendram
Library
30755
Hyderabad-500 004

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	PJSA107B158
పుస్తకం పేరు	మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్టలక్షణాలు
తారీఖు	26 March 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	49
పెద్ద సైజు పేజీలు	
ఖాకీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	